మనూరు : మాయికోడ్‌లో శ్రీరాముడి అక్షింతలు పంచుతున్న యువకులు

రాముడి అక్షింతల శోభాయాత్ర

మనూరు, జనవరి 14 : మండలంలోని మాయికోడ్ గ్రామంలో ఆదివారం యువకులు భజన చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఇంటింటికీ పంచి పెట్టారు. ఈ నెల 22న అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో యువకులు విజయ్, అఖిల్, నాగరాజు, సాగర్, సంతోష్, రాజు, నాగయ్యస్వామి, చిన్న, నితిన్ పాల్గొన్నారు.

లింగంపల్లిలో

మునిపల్లి, జనవరి 14 : మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఆదివారం అయోధ్య రాముడి అక్షింతలను ఊరేగింపు నిర్వహించారు. భజన సంకీర్తనలతో ఊరేగింపు నిర్వహిస్తూ ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగేశ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల వితరణ

కంగ్టి, జనవరి 14 : కంగ్టిలో ఆదివారం అయోధ్య శ్రీరాముడి అక్షింతల వితరణ కార్యక్రమం ఘనంగా కొనసాగింది. ఈ సందర్భంగా కంగ్టి రామాలయ పూజారి రాఘవేందర్ ఇంటింటికీ తిరిగి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీరాముడి అక్షింతలు పంపిణీ

హత్నూర, జనవరి 14 : అయోధ్య శ్రీరామ తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని చీక్‌మద్దూర్‌లో ఆదివారం గడపగడపకూ పూజిత శ్రీరామ అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యవాహ సభ్యులు శ్రీశైలం, నవీన్, అరున్, చందు, గౌరయ్య, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, సాయి, కిరణ్, నాగరాజు పాల్గొన్నారు.

అక్షింతలకు పూజలు

కోహీర్, జనవరి 14 : మండలంలోని మనియార్‌పల్లి, బిలాల్‌పూర్ గ్రామాల్లో ఆదివారం అయోధ్య రాముడి అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని మల్లికార్జునస్వామి, హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్షింతలను ఇంటింటికీ పంచి పెట్టారు.

మునిపల్లి : లింగంపల్లిలో రాముడి అక్షింతలతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

పండుగ పూట విషాదం

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

హుస్నాబాద్, జనవరి 14 : పండుగ పూట హుస్నాబాద్ పట్టణంలో విషాదం నెలకొంది. పట్టణ శివారులోని కరీంనగర్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో శివాజీనగర్‌కు చెందిన ఎగ్గోజు యశ్వంత్(17) మృతి చెందాడు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు వివరాల ప్రకారం.. హుస్నాబాద్ పట్టణానికి చెందిన ఎగ్గోజు యశ్వంత్ తన స్నేహితులు నారోజు వెంకటేశ్, ఎగ్గోజు అఖిల్, కేమసా రం అజయ్‌తో వ్యాగనార్ కారులో చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి వెళ్లారు. తిరిగి వస్తుండగా ముందుగా వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఓవర్‌టేక్ చేయబోయి కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న యశ్వంత్‌తోపాటు మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని 108లో స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించగా, అప్పటికే యశ్వంత్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మరో ముగ్గురు యువకులు చికిత్స పొందుతున్నారు. వీరందరూ ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నారు. యశ్వంత్ ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడాకారులు జాతీయ స్థాయిలో ఆడాలి

- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు
- టోర్నమెంట్ విన్నర్‌గా సంగారెడ్డి జట్టు
- రన్నరప్‌గా శేకాపూర్ జట్టు
- గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం

క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విన్నర్ జట్టుకు కప్, నగదు అందజేస్తున్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

జహీరాబాద్, జనవరి 14: యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, ప్రతిభ ను వెలికితీసేందుకు టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడుతాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో జరిగిన ఖిజా ర్ యఫై గోల్డ్‌కప్ క్రికెట్ టోర్నమెంట్‌కు హాజరై గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. బాగారెడ్డి స్టేడియం అభివృద్ధికి ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావు కృషిచేయనున్నట్లు తెలిపారు. ఆటలో గెలుపోటములు సహజమన్నారు. జహీరాబాద్‌కు చెందిన క్రీడాకారులు రంజీ పోటీల్లో ఆడాలని ఆకాంక్షించారు. ఖిజార్ యఫై గోల్డ్ కప్ విజేతగా సంగారెడ్డికి చెందిన ధారాసింగ్ జట్టు విజయం సాధించింది. రన్నర్‌గా మండలంలోని శేకాపూర్‌కు చెందిన జట్టు గెలుపొందింది. విన్నర్‌కు రూ.5 లక్షలు, రన్నర్‌కు రూ.3 లక్షల నగదును అందజేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, జహీరాబాద్, సంగారెడ్డి ఎమ్మెల్యేలు మాణిక్‌రావు, చింతా ప్రభాకర్, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, జాతీయ హౌజ్ కమిటీ సభ్యుడు ఏజాజ్ హుస్సేన్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు ఉమాకాంత్ పాటిల్, తన్వీర్, టోర్నమెంట్ నిర్వాహకులు ఖిజార్ యఫై బీఆర్ఎస్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

యువతను ఏకం చేసే శక్తి కైట్స్ ఫెస్టివల్‌కు ఉంది

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, జనవరి 14 : యువతను ఏకం చేసే శక్తి కైట్స్ ఫెస్టివల్‌కు ఉందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఎండీఆర్ ఫౌండేషన్ ప్రధాన సలహాదారు పృథ్వీరాజ్, అధ్యక్షుడు మధు ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్‌లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాలి పటం ఎగురవేసి అందరిలో జోష్ నింపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను చిన్నప్పటి నుంచి గాలి పటాలను ఎగురవేసే సంక్రాంతి కోసం ఎదురుచూసే వాడినని జ్ఞాపకం చేసుకున్నారు. యువతలో స్నేహభావాన్ని పెంచే పండుగన్నారు.

ఎండీఆర్ ఫౌండేషన్ ఏర్పా టు చేసిన పతంగుల పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు అప్జల్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, ఎండీఆర్ యువసేన ప్రధాన సలహాదారు పృథ్వీరాజ్, అధ్యక్షుడు మధు పాల్గొన్నారు.



పటాన్‌చెరులో పతంగి ఎగురవేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

గాలిపటం ఎగురవేస్తుండగా ప్రమాదం : వ్యక్తి మృతి

అందోల్, జనవరి 14 : పండుగపూట విషాదం నెలకొంది. గాలిపటం ఎగురవేస్తుండగా ప్రమాదంలో గాయపడి వ్యక్తి మృతిచెందాడు. ఈ క్రమంలో భర్తను రక్షించబోయిన భార్యకు సైతం గాయాలయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా కొరగంటిపాలెంకు చెందిన సుబ్రహ్మణ్యం(40) భార్య పిల్లలతో జోగిపేటలో ఉంటూ పనిచేస్తున్నాడు. ఆదివారం ఉదయం పిల్లలతో కలిసి మేడపైన గాలిపటాలు ఎగురవేసేందుకు వెళ్లగా, గాలిపటం కరెంట్ తీగలకు చిక్కుకుంది. దీంతో కర్రతో దానిని తీస్తుండగా కరెంట్ షాక్ తగిలి కింద పడగా తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన అతడి భార్య రక్షించేందుకు ప్రయత్నించగా ఆమెకు సైతం గాయాలయ్యాయి. స్థానికులు అతడిని సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జోగిపేట ఎస్సై అరుణ్ కుమార్‌గౌడ్ తెలిపారు.

కళాకారులకు చేయూత

బొల్లారం, జనవరి 14 : అంతరించిపోతున్న కళలకు, కళాకారులకు బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు, సంఘ సేవకుడు ఆనంద్ కృష్ణారెడ్డి ఆదివారం చేయూతనందించారు. మున్సిపల్ పరిధిలో నివసించే శ్రీకాకుళం జిల్లాకు చెందిన కళాకారులకు కొత్వాల్ జయరాం రెడ్డి జ్ఞాపకార్థం రూ.18వేల సొంత ఖర్చులతో హార్మోనియం వాయిద్యాన్ని బహూకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న ప్రాచీన కళలు, వీధి నాటకాలకు కళాకారులు జీవంపోయాలని ఆకాంక్షించారు. నేటి తరానికి ప్రా చీన కళలు, వీధి నాటకాల గురించి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కళకారులు ఆనంద్ కృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించారు.

కళాకారులకు సంగీత వాయిద్యాన్ని బహూకరిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్ కృష్ణారెడ్డి

గుమ్మడిదలలో క్రికెట్ టోర్నమెంట్

గుమ్మడిదల, జనవరి 14: గుమ్మడిదలలో సారానరేశ్‌గౌడ్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం నిర్వహించారు. టోర్నమెంట్‌లో 40జట్లు పాల్గొన్నాయి. ఈ టోర్నీలో పెద్దగొట్టిముక్కల గ్రామానికి చెందిన జట్టు ప్రథమస్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో జిన్నారం జట్టు నిలిచింది. నిర్వాహకులు సారా మహేశ్‌గౌడ్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కరుణాకర్‌గౌడ్, రాహుల్, హరీశ్‌గౌడ్, అంజి పాల్గొన్నారు.



టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్టుకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకుడు మహేశ్‌గౌడ్

పతంగులు పంపిణీ చేసిన కార్పొరేటర్

రామచంద్రపురం, జనవరి 14: రామచంద్రపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీకి చెందిన బాలలకు కార్పొరేటర్ పుష్పానగేశ్ దంపతులు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం పతంగులను పంపిణీ చేశారు. పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సాహంగా జరుపుకోవాలని కోరారు. డివిజన్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

రామచంద్రపురం : బాలలకు పతంగులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

చిన్నారులకు గాలిపటాలు పంపిణీ

హత్నూర, జనవరి 14 : మండలంలో ప్రజలు ఆదివారం భోగి పండుగ ఘనంగా జరుపుకున్నారు. హత్నూరలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లిగారి సాయికుమార్ 200గాలిపటాలను చిన్నారులకు అందజేశారు.

వైభవంగా అయ్యప్పస్వామి అలంకరణోత్సవం

పూజలు చేసిన సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

సదాశివపేట, జనవరి 14 : పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో స్వామివారికి స్వర్ణాభరణ అలంకరణోత్సవం ఆదివారం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హాజరయ్యారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. హరీశ్‌రావు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, చింతాప్రభాకర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీల మల్లన్న, పిల్లిగుండ్ల వీరేశం, బీఆర్ఎస్ నాయకుడు శివరాజ్‌పాటిల్ పాల్గొన్నారు.



సదాశివపేటలో అయ్యప్పస్వామిని దర్శించుకుంటున్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

ఆధ్యాత్మికతతోనే మనస్సుకు ప్రశాంతత

గుమ్మడిదల, జనవరి 14: ఈ ఏడాది పొడువునా ప్రతిఒక్క భక్తుడు రోజూ శ్రీమాత్రే నమః అని జపం చేస్తే శుభం కలుగుతుందని రంగంపేట ఆశ్రమపీఠాధిపతి గురుమాధవానంద సరస్వతీ సూచించారు. ఆదివారం గుమ్మడిదలలో శ్రీకృష్ణానంద ఆశ్రమంలో మాధవానంద సరస్వతీ పర్యవేక్షణలో భక్తులు సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీమాత్రేనమః నామసర్మణలతో జపం చేశారు. ఈ సందర్భంగా స్వామిజీ భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు. భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

కృష్ణానంద ఆశ్రమంలో రుద్రాభిషేకాలు పర్యవేక్షిస్తున్న గురుమాధవానంద సరస్వతీ

ఘనంగా భోగి పండుగ

న్యాల్‌కల్, జనవరి 14: మండలంలోని గ్రామాల్లో ప్రజలు ఆనందోత్సవాల మధ్య భోగి పండుగను ఆదివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా న్యాల్‌కల్, హద్నూర్, మెటల్‌కుంట, గుంజోట్టి, వడ్డి, మిర్జాపూర్(ఎన్), న్యామతాబాద్, చాల్కి, మామిడ్గి, రాజోలా, డప్పూర్, అత్నూర్, మరియంపూర్, రాఘవపూర్ తదితర గ్రామాల్లో ఇంటి ఎదుట చిన్నారులు, యువతులు, మహిళలు రంగురంగుల ముగ్గులు వేసి అందంగా అలంకరించారు. మండలంలోని రేజింతల్ సిద్ధివినాయక, ముంగి ఆదిలక్ష్మి, రాఘవపూర్‌లోని పంచవటి క్షేత్రం, మల్గి నవనాథ్ సిద్ధలింగేశ్వర ఆలయాల్లో భక్తులు దర్శించుకున్నారు.

ముగ్గులు మన సంస్కృతికి ప్రతీక

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు : ముత్తంగిలోని ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, జనవరి 14: ముగ్గులు మన సంస్కృతికి ప్రతీకని పటాన్‌చెరు ఎమ్మెల్యేగూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ముత్తంగిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మెరాజ్‌ఖాన్, బీఆర్ఎస్ మండల మైనార్టీ అధ్యక్షుడు ఆబెద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి విజేతల పేర్లను ప్రకటించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమతిని అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముగ్గులు వేయడం తెలుగువారి సంప్రదాయమన్నారు. సృజనాత్మకత, ప్రతిభను చాటేలా చాలా మంది ముగ్గులు వేశారని ఎమ్మెల్యే కొనియాడారు. మెరాజ్‌ఖాన్, అబెద్ ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సర్పం చ్ ఉపేందర్ ముదిరాజ్, వైస్ ఎంపీపీ స్వప్నాశ్రీనివాస్, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పనగేశ్‌యాదవ్, మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్‌గౌడ్, ఉప సర్పంచ్ లింగారెడ్డి, దశరథరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణముదిరాజ్, సందీప్ పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు

నాగల్‌గిద్ద, జనవరి 14: బంజారా విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కరస్‌గుత్తి పాండురంగ మందిర ఆవరణలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. పోటీలకు సహకరించిన బంజారా విద్యార్థి సంఘం బాధ్యులు మారుతి, కిషన్‌ను శాలువాతో సన్మానించారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

బొల్లారం/జిన్నారం, జనవరి 14 : బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వైఎస్సార్ కాలనీలో మహిళలకు భోగి పండుగ సందర్భంగా ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మహిళలకు మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి కోడలు ప్రత్యూషరెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. 100మంది మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు ఆమెను ఘనంగా సన్మానించారు.

బాలాజీనగర్‌లో

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు బాలాజీనగర్‌లో భోగి పండుగ ఘనంగా నిర్వహించారు. ఆదివారం వేకువ జామునే భోగి మంటలు వేసుకున్నారు. వేడుకల్లో యువతతో పాటు స్థానిక నాయకులు గుండ్ల మహేందర్‌రెడ్డి పాల్గొని సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

జిన్నారంలో

జిన్నారం మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఆదివారం భోగి పండుగ ఘనంగా జరుపుకొన్నారు. భోగి మం టలతో పాటు ప్రతి ఇంటి ముంగిళ్లలో అందమైన రంగవల్లులతో సంక్రాంతి సంబురాలు అంబరాన్నంటాయి.

అన్నారంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

గుమ్మడిదల, జనవరి 14 : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్నారం గ్రామంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు.

శ్రీసాయివిద్యానికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ శాంతి ఆధ్వర్యంలో విద్యార్థులు, యువతులు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు.

ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేస్తున్న ప్రత్యూషరెడ్డి

గుమ్మడిదల : అన్నారంలో ముగ్గుల పోటీలను పర్యవేక్షిస్తున్న ప్రిన్సిపాల్ శాంతి